క్లుప్తంగా

స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నయీంనగర్: ఏడేళ్లుగా కార్పొరేషన్ ద్వారా నగర పరిశుభ్రతలో భాగంగా ప్రజలకు సేవలందిస్తున్న స్వచ్ఛ ఆటో డ్రైవర్లను ఔట్ సోర్సింగ్ ద్వారా కార్పొరేషన్‌లో విలీనం చేసికొని ఉద్యోగ భద్రత కల్పించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర చంద్రమౌళి డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా నిధులు తెచ్చుకుంటూ స్వచ్ఛ ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయడం వల్ల వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వాపోయారు. వారికి నెలకు కనీస వేతనంగా రూ.22,500 చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు మురళీకృష్ణ, విజయ్‌కుమార్, రమేష్, సదయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వానికి మారుపేరు



కేయూ క్యాంపస్: దాతృత్వానికి మారుపేరుగా సామాజిక సేవలో వాసవి క్లబ్‌లు ముందున్నాయని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ప్రశంసించారు. వాసవి క్లబ్ కేసీజీఎఫ్ డాక్టర్స్ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో క్లబ్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లోని చిల్డ్రన్స్ డేలో భాగంగా గురువారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీలోని సమ్మక్క మహిళా హాస్టల్ విద్యార్థినుల ఉపయోగార్థం రూ.18 వేల విలువైన ఎలక్ట్రిక్ శానిటరీ న్యాప్‌కిన్స్ డిస్ట్రాయర్‌ను వితరణ చేశారు. వాసవి క్లబ్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ శివ్వాస్రుజన్, క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ సోమ శ్రీధర్, రీజియన్ చైర్మన్ పుల్లూరు కిషోర్, కేయూ హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాధిక, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారుడికి సన్మానం

హన్మకొండ: ఖేలో ఇండియా సౌత్ జోన్ హాకీ మాస్టర్స్ చాంపియన్ షిప్ పోటీలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారుడు, విద్యుత్ ఉద్యోగి ముప్పు వేణును టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి సన్మానించారు. ఈనెల 9, 10వ తేదీల్లో బెంగళూర్‌లో జరిగిన పోటీల్లో తెలంగాణ జట్టు మూడవ స్థానంలో నిలిచి రజత పతకాన్ని అందుకుంది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శశికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థి ప్రతిభ




న్యూశాయంపేట: హనుమకొండ నగరంలోని కాజీపేట మైనారిటీ బాలుర గురుకులంలో ఎంపీసీ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్‌కే.మహమూద్.. హైదరాబాద్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు. ఈమేరకు ఆ విద్యార్థిని డీఎండబ్ల్యూఓ డి.మురళీధర్‌రెడ్డి, ఆర్‌ఎల్‌సీ టి.శ్రీనివాస్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల శిరీష, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కాంబోజు రమేష్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

సీపీఎం మహాసభ

ఖిలా వరంగల్: వరంగల్ 39వ డివిజన్ విద్యానగర్‌లోని వాంబేకాలనీలో సీపీఎం నాయకురాలు ఆవుల మంజుల అధ్యక్షతన సీపీఎం శాఖ మహాసభ గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలగంటి రత్నమాల హాజరై మాట్లాడారు. పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతతో దేశం కొట్టుమిట్టాడుతోందని ఆరోపించారు. ఉపాధి కోసం లక్షలాది గ్రామీణవాసులు పట్టణ ప్రాంతాలకు వలస వస్తున్నారని చెప్పారు. చాలామందికి పని దొరకక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. సమావేశంలో గన్నారపు లచ్చవ్వ, శోభ, సుజాత, లావణ్య, జయ సునీత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేయూలో లైబ్రరీ వారోత్సవాలు



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో లైబ్రరీ వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ పితామహుడు ఏఆర్.రంగనాథన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్ డాక్టర్ సుజాత, ఏఆర్ నేతాజీ, సూపరింటెండెంట్ ప్రభాకర్, మహ్మద్ యూనస్, రాజమౌళి, లావణ్య, గౌతమి, కిషోర్, పున్నం చందర్, విజయరావు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని నగర వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఈమేరకు చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

\- సాక్షి నెట్‌వర్క్



మడికొండ మండల ప్రాథమిక పాఠశాలలో వివిధ వేషధారణలో విద్యార్థులు



డీసీసీ భవన్‌లో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని, నాయకులు



హనుమకొండ ప్రభుత్వ హైస్కూల్‌లో..



మామునూరు జ్యోతిబాపూలే గురుకులంలో..



కేయూ రోడ్డు ఏకశిల హైస్కూల్‌లో..



నృత్యం చేస్తున్న శ్రీచైతన్య స్కూల్ విద్యార్థినులు



షైన్ స్కూల్‌లో బాలల దినోత్సవం



భవానీనగర్‌లోని సన్‌షైన్ స్కూల్ చిన్నారులు



న్యూ కౌటిల్యాస్ స్కూల్‌లో కరస్పాండెంట్ కోడెం శ్రీధర్, సబిత, తదితరులు



కాజీపేట సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్‌లో..



డాన్‌బాస్కో నవజీవన్ అనాథ బాలలతో జెడ్‌ఎంఎస్ పాఠశాల విద్యార్థులు

క్రమశిక్షణతో జీవనం సాగించాలి



మాట్లాడుతున్న సాయికుమార్

రామన్నపేట: తెలిసీ తెలియని వయస్సులో చేసిన తప్పులు తిరిగి పునరావృతం చేయకుండా చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని సాగించాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి సాయికుమార్ సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆటోనగర్‌లోని బాలుర పరిశీలక గృహంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుర పరిశీలక గృహంలో పరిసర ప్రాంతాలు, రిజిస్టర్లు, ఆహార సరుకులు, రోజువారి ఆహార నియమావళి, ఔషధాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సహాయ సహకారాల కోసం న్యాయసేవాధికార సంస్థలను బాలురు సంప్రదించి సహాయం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హోమ్ సూపరింటెండెంట్ శ్రీదేవి, జువైనల్ బోర్డు సభ్యులు సుభాష్, గోపికారాణి, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్



పుస్తకాలు అందిస్తున్న వినయ్‌భాస్కర్

హన్మకొండ: తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్ రూపుదిద్దుకుంటుందని బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ వడ్డెపల్లి ఫిల్టర్‌బెడ్ రోడ్డులోని ఒయాసిస్ అనాథాశ్రమంలో గురువారం జరిగిన బాలల దినోత్సవంలో ఆయన పాల్గొని అనాథ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఒయాసిస్ అనాథాశ్రమానికి, చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తానని భరోసా ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి రాజులోహిత, బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ రావు (చిన్న), విద్యార్థి నాయకులు గండ్రకోట రాకేష్ యాదవ్, స్నేహిత్, నాయకులు ఆకుల మధు, మహేందర్, ప్రదీప్, ఉమేర్, హుస్సేన్, రవి, అనిల్, నాగరాజు, విజయలక్ష్మి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన అవసరం

హన్మకొండ చౌరస్తా: మధుమేహ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని కేర్ డయాబెటిస్ సెంటర్‌లో గురువారం డయాబెటిస్ – వెల్ బీయింగ్ అనే అంశంపై గురువారం అవగాహన కల్పించారు.

రైల్వే ఆస్పత్రిలో వరల్డ్ డయాబెటిస్ డే

కాజీపేట రూరల్: వరల్డ్ డయాబెటిస్ డేను పురస్కరించుకొని కాజీపేట రైల్వే ఆస్పత్రిలో పేషెంట్లకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే ఆస్పత్రి సీనియర్ ఎంఎస్ డాక్టర్ ఐ.నిరంజన్‌రావు, డాక్టర్ నరేందర్ హిర్వాని, డాక్టర్ హరిబాబు హాజరై డయాబెటిస్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డయాబెటిస్ వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో రైల్వే ఆస్పత్రి చీఫ్ ఫార్మసిస్టులు చింత తిరుపతి, సులోచన, మానస, చీఫ్ మ్యాట్రన్ రజియాబేగం, వైద్య సిబ్బంది భిక్షపతి, లక్ష్మీప్రసాద్, సంతోష్, గోపి, రూప, ఆల్ పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రైల్వే ఆస్పత్రిలో మాట్లాడుతున్న డాక్టర్ యాకూబ్

లేబర్‌కాలనీలో డయాబెటిస్ శిబిరం

కాశిబుగ్గ: ముక్తి పాలీ క్లినిక్ కూరపాటి ఆస్పత్రి ఆధ్వర్యంలో లేబర్‌కాలనీలో గురువారం ఉచిత డయాబెటిస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ర్యాలీ నిర్వహించి డయాబెటిక్‌పై అవగాహన కల్పించారు. వైద్యులు కూరపాటి రమేష్, రాధిక, కల్పగిరి సుధాకర్, అచ్చ వరుణ్, దీప, మోహన్ రావు, కార్పొరేటర్ వస్కుల బాబు పాల్గొన్నారు.

వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హన్మకొండ అర్బన్: వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, ఈవిషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ దాడి ఘటనకు నిరసనగా కలెక్టరేట్‌లో ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకుడు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కోరారు. గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్‌రావు, ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భాస్కర్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, టీఎన్జీవోస్ కార్యదర్శి బైరి సోమయ్య, పుల్లూరు వేణు, పనికెల రాజేష్, రాము నాయక్, సారంగపాణి, సర్వర్ హుస్సేన్, అనూప్, ప్రణయ్, పృథ్వీ, శ్రీనివాస్, పావని, శ్రీలత, రాజమణి, రజిత, స్వాతి, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ 'ఏ'కు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సాంబమూర్తి

హన్మకొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 'ఏ' కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని బీసీ 'ఏ' కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బయ్య సాంబమూర్తి కోరారు. ఈమేరకు హనుమకొండలోని కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగల యాదగిరి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, వరంగల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, ప్రచార కార్యదర్శి భిక్షపతి, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు సమ్మయ్య, నాయీ బ్రహ్మణ సంఘం ప్రచార కార్యదర్శి రాగిరి సాయికిరణ్, ఉపాధ్యక్షుడు సూత్రపు కిరణ్, రజక సంఘం సిటీ అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్

మడికొండ: మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఇన్‌స్పెక్టర్ కిషన్ గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, భూమి తగాదాలు, గొడవల్లో తలదూర్చవద్దని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని చెప్పారు. పోలీసు స్టేషన్ పరిధి దాటి వెళ్లాలనుకుంటే అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



కాశిబుగ్గ: ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సూచించారు. శ్రీచైతన్య స్కూల్ ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం సేవ్ ఆన్ రోడ్స్ అనే కార్యక్రమాన్ని కాశిబుగ్గ జంక్షన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారులో సీట్‌బెల్ట్ ధరించని వారికి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బండారి కిరణ్‌కుమార్, పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజేశ్వర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే చర్యలు



కాజీపేట: తెలిసో, తెలియకో రైల్వే కేసుల్లో చిక్కుకుంటే బయట పడడం కష్టంగా మారడమేగాక బంగారంలాంటి భవిష్యత్ నాశనం అవుతుందని ప్రతిఒక్కరూ గుర్తించాలని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ ఎం.సంజీవ రావు సూచించారు. నేరాలు – రైల్వే చట్టాలపై కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. సమావేశంలో పీటీసీ ఎస్సై రావుల రణధీర్ రెడ్డి, రాజ్యలక్ష్మి, సమత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల జోలికి వస్తే ఊరుకోం



ధర్నా చేస్తున్న వీసీకే పార్టీ, సంఘాల నాయకులు

హన్మకొండ: కొడంగల్ నియోజకవర్గ అమాయక గిరిజనుల జోలికొస్తే ఊరుకోబోమని సేవాలాల్ సేన హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షుడు కునుసోతు మురళి నాయక్ హెచ్చరించారు. కొడంగల్ నియోజకవర్గంలో గిరిజన రైతులను అరెస్టు చేయడంపై వడ్డేపల్లి చర్చి కూడలిలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభ పేరుతో తండాలకు అధికారులను పంపించి ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని వాపోయారు. సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయక్, నాయకులు మోహన్ నాయక్, రాజునాయక్, నవీన్ నాయక్, వసంత నాయక్, రాజకుమార్ నాయక్, రవినాయక్, కుమార్‌నాయక్, వీరన్ననాయక్ పాల్గొన్నారు.

రైతులను భేషరతుగా విడుదల చేయాలి

హన్మకొండ: కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులను భేషరతుగా విడుదల చేయాలని వీసీకే రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వీసీకే పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కోండ్ర నర్సింగరావు మాట్లాడుతూ పటాన్ చెరు, మేడ్చల్, కుత్బుల్లాపూర్ లాంటి చోట ఇప్పటికే ఫార్మా కంపెనీల వల్ల కాలుష్యం పెరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని వాపోయారు. కార్యక్రమంలో భారత్ బచావో నాయకుడు వెంగల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, వీసీకే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మచ్చ దేవేందర్, ప్రధాన కార్యదర్శి చెరిపల్లి ఆనంద్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి, గద్దర్ విగ్రహ కమిటీ నాయకుడు ఎబ్‌నైజర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

పాఠశాలల్లో మెనూ చార్జీలు పెంచాలి

విద్యారణ్యపురి: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని ఎంఈఓ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేవని విమర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో అరుణ్, అజయ్, రాకేష్‌రెడ్డి, అభిషేక్, లెనిన్, ఉదయ్, రాహుల్, వంశీసూరజ్, మధు, పవన్, మల్లేష్, దయాకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

26న దేశవ్యాప్త నిరసనకు పిలుపు

న్యూశాయంపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న దేశవ్యాప్త పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సూచించారు. హనుమకొండ సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉప్పలయ్య, రవి, అశోక్, మహేష్, రజిత, రవీందర్, మల్లేశం, స్వప్న, ఉపేందర్, అనిల్, రామచందర్, వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పనులను అడ్డుకున్న వారిపై కేసు నమోదు

మడికొండ: తన వ్యవసాయ భూమిలో జరుగుతున్న పనులను అడ్డుకోవడమే కాకుండా, పంపుసెట్ మోటార్‌ను సైతం ఎత్తుకెళ్లినట్లు బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ పూలాల కిషన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట మండలం మడికొండ శివారులోని ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న సర్వే నంబర్ 1840లోని తన భూమితో భళిజపల్లి నాగరత్నం పనులు చేస్తుండగా రాజ రవీందర్‌రెడ్డి, తౌటిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి అడ్డుకుని పంపుసెట్ మోటార్‌ను ఎత్తుకెళ్లారు.

డీఎంహెచ్‌ఓను కలిసిన 108 ప్రతినిధులు

హన్మకొండ అర్బన్: హనుమకొండ డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్యను 108 అంబులెన్స్ ప్రతినిధులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. 108 ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, కోఆర్డినేటర్ లక్ష్మణ్, రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లకావత్ బాలాజీ, ఏనుగు రాజు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన కాంట్రాక్టర్స్ కార్యవర్గం

వరంగల్ అర్బన్: బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేను జీడబ్ల్యూఎంసీ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొత్తగట్టు సుధాకర్, అధ్యక్షుడు పూజారి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు గోల్కొండ సాంబయ్య, మూడెడ్ల సతీష్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

హాకర్స్ జోన్లు ఏర్పాటు చేయాలి

వరంగల్ చౌరస్తా: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల కోసం హాకర్స్ జోన్లు నిర్మించి, సౌకర్యాలు కల్పించాలని చిరు వ్యాపారుల సంఘం ప్రతినిధులు కోరారు. ఈమేరకు బల్దియా ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ వాడేకర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గజ్జెల లింగమూర్తి, గడ్డం సుధాకర్, సీతయ్య పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

ఖిలా వరంగల్: డీఎస్సీ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన వారిని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఏపీఎస్ చైర్మన్ పద్మ, పాఠశాల ఎస్ఎంసీ కమిటీ పూర్వ అధ్యక్షుడు అక్తర్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఇన్‌చార్జ్ పుట్ట రమేష్, రాజమౌళి, శ్రీవాణి, శ్రీనివాస్, పోగు అశోక్, తిలక్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆశ్రమంలో పౌర్ణమి వేడుకలు

హన్మకొండ కల్చరల్: కార్తీక మాసోత్సవాల్లో భాగంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని వరంగల్ భద్రకాళి రోడ్డులోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప భక్త సేవాశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థుల స్టడీ టూర్

కేయూ క్యాంపస్: కేయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన విద్యార్థులు గురువారం స్టడీటూర్‌కు వెళ్లారు. జయశంకర్ భూపాలపల్లిలోని కాకతీయ పవర్‌ప్లాంట్‌ను సందర్శించారు.

మూలాలను గుర్తుచేసే యత్నమే లోకమంథన్

విద్యారణ్యపురి: నగర ప్రజలు కెరీర్ వైపు, ఆధునికత వైపు పరుగులు తీస్తున్నారని, ఈక్రమంలో సమాజ మూలాలను గుర్తుచేసే ప్రయత్నమే లోకమంథన్ -2024 కార్యక్రమం అని ప్రజ్ఞా ప్రవాహ జాతీయ కన్వీనర్ నందకుమార్ అన్నారు. ఈనెల 21నుంచి 24వ తేదీ వరకు హైదరాబాద్‌లో లోకమంథన్ నిర్వహించనున్నట్లు వివరించారు.

17న ప్రతిభ టాలెంట్ టెస్ట్

నయీంనగర్: ఈనెల 17న ప్రతిభ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు సత్యం కంప్యూటర్ నిర్వాహకులు విజయ్‌కుమార్ తెలిపారు.

కలెక్టరేట్ ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు

హన్మకొండ అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం విషయంలో కూడా శ్రద్ధ వహించాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అధికారులు, సిబ్బందికి గురువారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య, డీఆర్వో వైవీ.గణేష్, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యభిచార ముఠా గుట్టురట్టు

వరంగల్: ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌లోని ఒక ఇంట్లో వ్యభిచారం జరుగుతుండగా పోలీసులు దాడులు చేసి నిర్వాహకులు, విటుడిని అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. లేబర్ కాలనీకి చెందిన పిట్టల లక్ష్మి (40) ఏనుమాముల బాలాజీనగర్‌లో ఒక ఇల్లును కిరాయికి తీసుకొని సంవత్సరకాలంగా వ్యభిచారం చేయిస్తోందని వివరించారు.

స్నేహితురాలి వివాహానికి వెళ్లి అనంతలోకాలకు..

ఈతకు వెళ్లి మృతిచెందిన యువకుడు

మర్రిగూడ: స్నేహితురాలి వివాహానికి వెళ్లిన ఓ యువకుడు కాల్వలో ఈతకు వెళ్లి నీట మునిగి మృతిచెందాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం కొండూరు గ్రామ సమీపంలో గురువారం జరిగింది. ఎస్సై మునగాల కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా కేంద్రంలోని కస్తూరి కాలనీకి చెందిన పిట్టల బాలచందర్ (25) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తనతో పాటు పనిచేస్తున్న మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లికి చెందిన తన స్నేహితురాలి వివాహానికి హాజరయ్యేందుకు బాలచందర్‌తో పాటు మరికొందరు స్నేహితులు కలిసి బుధవారం రాంరెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్నాడు. గురువారం వివాహం ఉండగా.. ఉదయం బాలచందర్‌తో పాటు ఐదుగురు స్నేహితులు కలిసి కొండూరు గ్రామ సమీపంలో గల కాల్వలో స్నానాలు చేసేందుకు వెళ్లారు. కాల్వలో స్నానం చేస్తుండగా బాలచందర్ నీటిలో మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

పర్యాటక ప్రాంతాల సందర్శన



విద్యారణ్యపురి: పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలుసుకునేందుకు విద్యార్థులకు తెలంగాణ దర్శిని ద్వారా పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జాతీయ బాలల దినోత్సవం నేపథ్యంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని ప్రభుత్వ మార్కజీ హైస్కూల్ విద్యార్థులు పర్యాటక ప్రదేశాల సందర్శనకు వెళ్లే బస్సును గురువారం ఉదయం కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.

కోటలో విద్యార్థుల సందడి

ఖిలా వరంగల్: తెలంగాణ యువ టూరిజం క్లబ్ ఏర్పాటు కాగా.. విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశాన్ని వరంగల్ పర్యాటక శాఖ అధికారి శివాజీ కల్పించారు. ఖిలా వరంగల్ కోటను మర్కజీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం సందర్శించారు. దాంతో మధ్యకోట శిల్పాల ప్రాంగణం విద్యార్థులతో కిటకిటలాడుతూ సందడిగా మారింది. ఈ సందర్భంగా విద్యార్థులు శిల్పాల ప్రాంగణంలోని శిల్ప సంపద, ఖుష్‌మహల్, ఏకశిల గుట్ట, రాతి మట్టికోట అందాలను ఆసక్తిగా తిలకించారు. వారికి శిల్పకళా సంపద, కాకతీయుల విశిష్టతను పర్యాటక శాఖ ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, గైడ్ దేనబోయిన రవియాదవ్ వివరించారు.